# బోనం ఎత్తిన కలెక్టర్ దంపతులు



సంగారెడ్డి బ్యూరో జూలై 20, ప్రభాతవార్త :బోనాల పండుగ, భక్తి, సాంప్రదాయం, మరియు వినోదంతో కూడుకున్న ఒక గొప్ప పండుగని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గ్రామీణ వాతావరణంలో నివసించే కుటుంబాల్లో బంధాలను, అను బంధాలను పెంపొందించే వారిధి బోనాలు పండుగ అన్నారు కలెక్టర్.ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని తారక రామ నగర్ నల్ల పోచమ్మ ఆలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అయన సతీమణి శ్రీజ అమ్మ వారికి బోనం తీసుకు వచ్చి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల విశిష్టతను గురించి కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారన్నారు. నగరంలో ఆషాడమాసంలో జరిగే బోనాలు గ్రామాల్లో శ్రావణమాసంలో జరుగుతాయని . గ్రామాల్లో కులవృత్తుల సంప్రదాయం ప్రకారం బోనాల వేడుకలను భారీ ఎత్తున నిర్వహిస్తారని అన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ఘనంగా పోచమ్మ బోనాల సంబరాలు

కోహెడ, జూలై 20, ప్రభాతవార్త : మండలకేంద్రంలోపద్మశాలీకులస్థులఆధ్వర్యంలో ఆషాఢమాసాన్ని పురస్కరించుకొనిఆదివారంపోచమ్మ బోనాల సంబరాలు మండల పద్మశాలి అధ్యక్షులు గొరిటియాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగానిర్వహించారు.ఈ సందర్భంగామహిళలు నెత్తినబోనాలతో డప్పుచప్పుళ్లు,శివసత్తులనృత్యాలతో గ్రామంలోని ప్రధానవీధుల గుండాఊరేగింపుగాఅమ్మవారి అలయానికి చేరుకున్నారు .అనంతరం అమ్మవారికినైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. ప్రతి యేడు వర్షాలు సంవృద్ధిగా కురిసి, పాడి పంటలతో తమ పిల్లాపాపాలను సల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. పద్మశాలీ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన సత్కారం



: మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నకోడూరు,జూలై 20, ప్రభాతవార్త :సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపినట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అజ్జు యాదవ్ తెలిపారు. ఆదివారం హైదారాబాద్ నుంచి సిద్దిపేట మీదుగా రామగుండం వెళ్తున్న మంత్రిగడ్డంవివేక్ వెంకటస్వామిని మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లిలో పార్టీ నాయకులు అజ్జు యాదవ్ ఆధ్వర్యంలో చిక్కుడు అనిల్‌కుమార్ తదితరులు కలిసి శాలువాతో సత్కారించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.పార్టీలో కష్టపడే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని..పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయంకోసం సైనికుల్లా పనిచేయాలని మంత్రి సూచించినట్లుఆయనవివరించారు.పార్టీనాయకులుశ్రీనివాస్‌గౌడ్, రమేష్‌చారి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుగ్యాని వెంకటేశం, కొండం ప్రభాకర్‌రెడ్డి,గాలిపల్లి నర్సయ్య, సంపత్, పిండి దేవయ్య, మాజీ ఎంపిటిసి గంగ సరితపర్శరాములు, మల్లయ్య, శ్రీనివాస్, సాంబమూర్తి పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు



పటాన్‌చెరు,జూలై19,ప్రభాతవార్త:బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల, శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు నిర్వహించారు. రానున్న ఆదివారం బోనాల పండుగ పురస్కరించుకొని శనివారం శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల, శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలతోకలిసిఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు పోచమ్మతల్లికిబోనంసమర్పించారు.ఈసందర్భంగా ఈసంవ త్సరంఅమ్మవారిదీవెనలువిద్యార్థులు,ఉపాధ్యాయు లపైమెండుగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ. ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈసందర్భంగా బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.శ్రీశ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండెంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, శ్రీవాగ్దేవిపాఠశాల కరెస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, గ్లోరియస్ పాఠశాల కరెస్పాండెంట్ సింహాచలం, ప్రధాన ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, సాగరిక, గిరిజ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## రోడ్లు విస్తరణకు నిధులు మంజూరు పట్ల హర్షం



నర్సాపూర్ జూలై 20, ప్రభాతవార్త: మెదక్ ఎంపీగా రఘునందన్ రావు గెలిచిన ఏడాది సంవత్సర కాలంలోనే ఎన్ హెచ్ 766 డి రోడ్లు విస్తరణకు నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తు ఆదివారం నర్సాపూర్ బస్టాండ్ ఎదురుగా నర్సాపూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంపీ రఘునందన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకంచేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు టపాకాయలు నేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఈమేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోని ఎన్ హెచ్ 766 డి, హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి మెదక్ వరకు 63 కిలోమీటర్లు అదేవిదంగా యెదరలో ఎన్హెచ్ 77 5 డి ఏడు కిలోమీటర్లు రోడ్ల విస్తరణకు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ మేరకు దుండిగల్ ఓఆర్ఆర్ నుండి నర్సాఎకార్యక్రమాలు మెదక్ పార్లమెంట్ సభ్యులు చేశారన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు, మండల అధ్యక్షులు నీలి నాగేష్, పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, మాజీ కౌన్సిలర్ లు సురేష్, గగోడ రాజేందర్, బుచ్చేష్ యాదవ్, ఎరుకల యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, నాయకులు బోర్‌వెల్ రామ్ రెడ్డి, ఓంకార్, ఆంజనేయులు గౌడ్, దశరథ్, నరేందర్, మహేష్, బూత్ అధ్యక్షులు సంగమేశ్వర్, మహేష్, సత్యం, శ్యామ్ ,విక్రమ్, నరేష్, లాల్యా నాయక్, కృష్ణ పాల్గొన్నారు.

### ప్రజాసమస్యలను తెలుసుకున్న బిజెవైఎం రాష్ట్ర నాయకులు

సిద్దిపేట అర్బన్,జూలై20, ప్రభాతవార్త :సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో ఆదివారం ఆ వార్డు ఇన్‌చార్జి, బిజెవైఎం రాష్ట్ర నాయకులు తాటికొండ శ్రీనివాస్ పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిద్దిపేట మున్సిపాలిటీ పేరుకు మాత్రమే స్వచ్ఛ సిద్దిపేట అని వార్డులో పర్యటిస్తే మాత్రం ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తుందన్నారు. ప్రస్తుత వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు సోకు అవకాశం ఉన్నందున్న వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులునక్కలరాజు,కోటగిరి ప్రశాంత్,పూర్మ గోపాల్, చిట్టి సంజయ్, స్వామి, రాజు,శ్రీనివాస్ పాల్గొన్నారు

# అభివృద్ధిపనులకు నిధులు మంజూరు

## మంత్రి దామోదర రాజనర్సింహ్మా చొరవ



మంజూరు అయిన నిదుల జిఓను చేపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మునిపల్లి,జూలై20(ప్రభాతవార్త): రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖామంత్రిదామోదర రాజ నర్సింహ్మా ప్రత్యేకచొరువతో మునిపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనులకు గాను నిధులు మంజూరి అయినట్టుమండల కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు లింగన్నగారి సతీష్‌కుమార్, మర్కెట్‌కమిట "చైర్మన్ సుధాకర్‌రెడ్డిలు తెలిపారు .ఆదివారం నాడు మునిపల్లి మండలంలోని మక్తక్యాసారంలో వారు మాట్లాడుతూ మహిళాడిగ్రీ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి గాను1 కోటి46 లక్షల రూపాయలు,ప్రహారిగోడ నిర్మాణానికి 80 లక్షల రూపాయలు,గ్రౌండ్ లెవలింగ్ ,అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికిగాను 30లక్షలు, తాటిపల్లి నుంచి మక్తక్యాసారం వరకు డబుల్ లేన్ రోడ్డుకు 42 కోట్ల రూపాయలు,మునిపల్లి నుంచి చందాపూర్ రోడ్డుకు 2కోట్లు రూపాయలు,మెళాసంగెం చౌరస్తా నుంచి మేళాంగెం గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి గాను 2కోట్ల రూపాయలు,చీలపల్లి చౌరాస్తా నుంచి కల్లపల్లి బేలూర్ వరకురోడ్డుకు 2కోట్ల 60లక్షల రూపాయలు ,పిల్లోడి చౌరస్తా నుంచి పిల్లోడి రోడ్డుకు 2కోట్ల10 లక్షలరూపాయలు, అల్లాపూర్‌నుంచి తక్కెడపల్లి రోడ్డుకు 2కోట్ల రూపాయలు, తక్కెడపల్లి -గార్లపల్లి గ్రామాల మద్య బ్రిడ్జి నిర్మాణానికి గాను 17 కోట్ల రూపాయలు, మునిపల్లి మోడల్ పాఠశాలలో సిసి రోడ్లు,లదనపు గదుల నిర్మాణానికిగాను 5కోట్ల 2లక్షల రూపాయలు, తాటిపల్లి కస్తూర్భా పాఠశాలలో ప్యారెంట్ వేయటింగ హాలు, అదనపుతరగతుల నిర్మాణాలకుగాను 30లక్షల రూపాయలు, ఖమ్మంపల్లి చౌరస్తానుంచి ఖమ్మం పల్లివరకు తారు రోడ్డు నిర్మాణానికిగాను 1 కోటి రూపాయలు మంజూరి అయినట్టు ఆయన తెలిపారు.ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్ జిఓ విడుదల చేసినట్టు ఆయన తెలిపారు.మండలానికి భారీగా నిధులు మంజూరు చేసినందుకు గాను మంత్రి దామోదర రాజనరింహ్మాకు కృతజ్ఞతలు తెలుపారు. ఒపిపి రాంరెడ్డి, చంద్రయ్య, శేఖర్‌పాల్గోన్నారు.

## దుర్గమ్మ సేవలో కలెక్టర్ దంపతులు...



దుర్గమ్మ సేవలో కలెక్టర్ దంవతులు

పాపన్నపేట,జూలై 20, ప్రభాతవార్త :ఆశాధ మాసం చివరి ఆదివారం వన దుర్గమ్మ భక్తులకు పూలమ్మగా దర్శనమిచ్చారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంవతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి ఆలయ మర్యాదల ప్రకారం అర్చకులు, ఆలయ సిబ్బంది స్వాగతం వలికి, శాలువాతో సత్కరించారు. ఎల్లలు దాటి తరలి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు తీసి మొక్కులు తీర్చుకున్నారు.అర్చకులు శంకరశర్మ, పార్థివ శర్మ దుర్గమ్మను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. తెల్లవారు జాము నుండే ఏడుపాయల కు తరలి వచ్చిన భక్తులు మంజీర నదిలో స్నానాలు చేసి, బోనాలు తీసి, ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పచ్చని చెట్ల క్రింద టెంట్లు వేసుకొని సేద దీరిన భక్తులు, విందులు చేసుకొని, వినోదాలతో గడిపారు.వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా,ఆలయ సిబ్బంది, పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## మున్నూరు కావు సంఘం బోనాలు

పాపన్నపేట, జూలై 20, ప్రభాతవార్త :ఆశాఢ మాసం చివరి ఆదివారం పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేట లో మున్నూరు కావుసంఘం అధ్వర్యంలో బోనాలు తీశారు.మొదటి సారిగా నిర్వహించిన బోనాల ఊరేగింపు బ్యాండు మేళాలు,పోతరాజుల గావుకేకలు, డీజేపాటలమధ్య ధూంధాంగాసాగింది.ఉదయం మున్నూరు కావులుపోచమ్మఆలయంవద్దపూజలునిర్వహించి,అమ్మవారికి ఒడిబియ్యం పోసి, బోనాలు తీశారు.గ్రామంలోని పుర వీధుల గుండా డిజేపాటలకనుగుణంగాయువకులు చిందులు వేస్తుండగా, పోతరాజుల నృత్యాలతోబోనాలఊరేగింపు కొనసాగింది. మున్నూరుకావుసంఘం నాయకులు, పెద్దలు,యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

సిద్దిపేట,ప్రభాతవార్తప్రతినిధి:పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చిట్యాల విజేందర్‌రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. పిఆర్‌సిని 40 శాతం ఫిట్మెంట్‌తో జూలై 2023 నుంచి వెంటనే ప్రకటించాలన్నారు. బదిలీలతో కూడిన ప్రమోషన్ షెడ్యూల్‌ను విడుదల చేయాలన్నారు. జిపిఎఫ్ పార్ట్ ఫైనల్,ఫైనల్ పేమెంట్‌లను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు చిట్యాల విజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో టిపిటిఎఫ్ నాయకులు తిరుపతి, జానకి రాములు, జమీర్,నరసింహ్మారెడ్డి, మల్లేశం, సత్యనారాయణ, రాంరెడ్డి, శివాజీ, సత్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మత కార్యకలాపాలకు తావు లేదు

### ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ టిచర్ ల పై దాడులను సహించవద్దు
### ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ



హవేళిఘనపూర్, జూలై20,ప్రభాతవార్త: భారత రాజ్యాంగా భావజాలానికి విరుద్దంగా ప్రభుత్వ విద్యాలయాలలో మత ప్రచార కార్యక్రమాలకు తావులేదనితెలంగాణవిద్యాపరిరక్షణ కమిటి ఆర్గనైజింగ్ కార్యదర్శి,హైదరాబాదు విశ్వవిద్యాలయం ప్రొపెసర్,కె. లక్ష్మీనారాయణ అన్నారు. బూర్గుపల్లి ఉన్నత పాఠశాలలో గిరిజన టిచర్ డాక్టర్ నరేందర్ నాయక్ పై దాడి చేసిన బిజెవైయం దుండగుల పై ఎస్సీ,ఎస్టిఅట్రాసిటికేసునమోదుచేయాలని,పాఠశాలలోకివ ఎనువాదుల చోరబాటును అట అడ్డు కొవాలని డిమాండ్ చేస్తూ దళిత గిరిజన, బహుజన,మైనారిటీ సంఘాల అధ్వర్యంలో శనివారంనాడు మెదక్ టి ఎన్ జిఓ భవన్ లో సదస్సు జరిగింది. ఈసదస్సులో ప్రొపెసర్ కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పథకం ప్రకారం దళిత,గిరిజన, బహుజన,మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. డిఇఓ విచారణ చేయకుండా గిరిజన టిచర్‌కు ఇచ్చిన నోటిస్ ఉపసంహరించు కొవాలన్నారు.జాతీయ విద్యావిధానంపేరుతో మనువాదన్ని అమలు చేస్తున్నారని అన్నారు.దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు వై. అశోక్ కుమార్ మాట్లాడుతూ నిజమాబాద్ జిల్లా కోటగిరి తెలుగు పండిట్ మల్లికార్జున్ పై,తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై,బూర్గపల్లి నరెందర్ నాయక్ పై,యలాల్ సామాన్య శాస్త్ర ఉపాధ్యాయురాలు కాశీం బాయి పై దాడులు చేశారన్నారు.విద్యాలయాలలో ప్రార్ధన చేయడానికి కోడ్ ను జారి చేయాలన్నారు.పాఠశాలలో లౌకిక వాద వాతావరణాన్ని పెంపొందించాలన్నారురెచ్చగొడుతు బిజెవైయం దాడికి పురిగొల్పిన సొషల్ టిచర్ రవిబాబును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సు లో సినియర్ దళిత నాయకులు రామస్వామి, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి అహ్మద్ ,జాతీయ మాల మహనాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామాల అశోక్, నాయకులు పెంటన్న,యంఆర్పిఎస్ నాయకులు బాల్ రాజు ,సామెల్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొపాల్ నాయక్,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి దయాసాగర్, మిల్లి అధ్యక్షుడు ఉమర్ ఖాన్, జావిద్ మోలానా , డాక్టర్ సూఫి ఆలీ,వివిధ సంఘాల నాయకులు ప్రకాశ్ రాథొడ్,రాధాకృష్ణ, న్యాయవాది దివాకర్,ఇస్సాక్,అమ్జద్ ు పాల్గొన్నారు



తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు

## ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

### -నర్సాపూర్ న్యాయమూర్తి హేమలత

కౌడిపల్లి, జూలై 20, ప్రభాతవవార్త: జిల్లాలోనే రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ ఆష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు నర్సాపూర్ న్యాయమూర్తి హేమలత తెలిపారు. ఆదివారం నాడు ఆషాడ మాస బోనాల సందర్భంగా చివరి ఆదివారం అయ్యినందున న్యాయమూర్తి తన కుటుంబ సభ్యులతో కలిసి తునికి శ్రీ నల్ల పోచమ్మ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఇంచార్జి ఈవో రంగరావు, ఆలయ ప్రధాన అర్చకులు శివప్పలు న్యాయమూర్తికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పల్కిన్నారు. ఆలయంలో అమ్మవారు పుష్పాంబారిగా పూజారులతో వివిధ రకాల పూలతో ఆమోఘంగా అలంకరించిన అమ్మను న్యాయమూర్తి దర్శించుకోని ప్రత్యేక పూజలు జరిపించి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా న్యాయమూరి హేమలత విలేకర్లతో మాట్లాడుతు అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఆలయంకు చెందిన చరిత్రను, ఆచారాలను ఆలయ ఈఓను అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆమె అన్నారు. అలాగె దేవస్థానం సమీపంలో సంప్రదాయబద్దంగా బోనాల నైవేద్యాలను సమర్పించే విధానంను, ఆచారాలను తిలకించి చాలా సంతోషంగ ఉన్నట్లు ఆమె అన్నారు. అత్యాంత్య ప్రతిష్టాత్మకమైన దేవస్థానాన్ని సందర్శించుకోవడం, దేవస్థాన నిర్వహణకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. కాగా ఆషాడం చివరి ఆదివారం అయ్యినందున ఉదయం నుండి ఆలయంకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. శివ సత్తుల విన్యాసల నడుమ, దప్పుచప్పుల నడుమ బోనాలను ఆలయం చుట్టు ఊరేగించు అమ్మ వారికి బోనం నైవేద్యాలను సమర్పించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. కొంత మంది భక్తులు అమ్మవారికి ఓడి బియ్యాలను సమర్పించి, కుంకుమార్చనలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయంకు హాజర్ కావడంతో అందరికి దర్శనాలు కల్పించుటలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ద చూపించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు కౌడిపల్లి ఎస్సై రంజిత్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ దిలిప్, గ్రామ పెద్దలు సాయాగౌడు, కొండల్ రెడ్డి, శేఖర్, తీగల శంకర్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ ఆర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

హుస్నాబాద్ రూరల్, జూలై 20, ప్రభాతవార్త : హుస్నాబాద్ పట్టణంలోని బిసి వసతి గృహంలో ఇటీవల ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యయత్నానికి యత్నించిన విషయం తెలిసిందే!.ఈ మేరకు ఆదివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజులు సందర్శించారు.ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్య యత్నానికి గల కారణాలను హాస్టల్ వార్డెన్ భద్రయ్యను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకరావాలన్నారు. తినుబండారాలను దొంగిలించి తినడంతో పాఠశాల హెచ్‌ఎం,పిఈటి విద్యార్థులను మందలించడంతో భయాందోళనకు గురై దోమల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించారని వార్డెన్ తెలిపారు. విద్యార్తులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ దృష్టికి తీసుకరావాలన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునర:వృతం కాకుండా చూడాలన్నారు.

## బంగారు పతకాన్ని సాధించిన గీతం విద్యార్థిని సాహితి

### పథకాన్ని అందజేసిన గీతం చైర్మన్ శ్రీభరత్, వైస్ చాన్సలర్ డీఎస్ రా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం




పటాన్‌చెరు,జూలై20,ప్రభాతవార్త: పటాన్ చెరు మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లల కోసం కన్న కలలు నెరవేర్చాలని సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం ప్రేరణతో ఐఏఎస్ దిశగా ముందుకు సాగుతుంది ఓ యువతి. దీనిలో భాగంగానే సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు సమీపంలోని గీతం విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పొలిటికల్ సైన్స్ విభాగంలో సాహితీ బంగారు పతకాన్ని సాధించింది. దీన్ని గీతం చైర్మన్ శ్రీభరత్, వైస్ చాన్సలర్ డీఎస్ రావుల చేతుల మీదుగా ఈ పతకాన్ని అందుకుంది. జనగాం జిల్లా ఓబుల్ కేశ్వాపూర్ కు చెందిన రాఘవరెడ్డి టీవీ9 ఛానల్ లో పటాన్ చెరు నియోజకవర్గం స్టింగర్ గా పని చేస్తున్నారు. భార్య లక్ష్మి అంగన్వాడీ టీచర్ గా సేవలందిస్తుంది. వీరికి ఉన్న ఇద్దరు పిల్లల్లో సాహితీ తల్లిదండ్రుల కష్టాన్ని చూసి ఉన్నతంగా ఎదగాలని కృషి చేస్తుంది. దీనిలో భాగంగానే తాను చదివిన బ్యాచిలర్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది. సీనియర్ ఐఏఎస్ బుర్రా వెంకటేశం ప్రేరణతో ప్రజలకు సేవలు అందించేందుకు సివిల్ సర్వీస్ ను ఎంపిక చేసుకుని దానికి తర్ఫీదు పొందుతుంది. సివిల్స్ కోసం మరింత కష్టపడి తల్లిదండ్రుల ఆశను నెరవేర్చి పేద ప్రజలందరికీ సేవలందిస్తానని సాహితి చెబుతోంది.

# ఉన్నతవిద్యాప్రమాణాలే లక్ష్యంగా పనిచేయాలి:కలెక్టర్




కొల్చారం,జూలై 20(ప్రభాతవార్త): వసతి గృహ సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల ఉన్నత విద్యా ప్రమాణాలే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన కొల్చారంలోని బీసీ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు,మెనూ,స్టోర్‌రూమ్, వసతిగృహంలో మరుగుదొడ్లను పరిశీలించారు.వసతి గృహ నిర్వాహణ తీరును పర్యవేక్షించిన అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.వసతి గృహాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని,కొత్తగా చేరిన విద్యార్థులతో ఐకమత్యంగా మెలుగుతూ వారిని వసతి గృహానికి అలవాటయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలనానరు.కొత్తగా చేరిన విద్యార్థుల పై దృష్టి పెట్టి విద్యార్థులతో కలిసి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యతో పాటు క్రీడలపై ఆసక్తిని కల్పిస్తూ కొత్తగా చేరిన విద్యార్థుల పట్ల దృష్టి పెట్టాలన్నారు.ఆరోగ్యంతో పాటు పరిశుభ్రత నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతినెల వైద్య శిబిరం ఏర్పాటు చేయించాలన్నారు.వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా శానిటేషన్ చేపట్టి చెత్తనుతొలగిస్తూ అహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలన్నారు.కొత్త మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవా లన్నారు.ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులతో సమీక్షించాలన్నారు కొల్చారం బీసీ వసతిగృహ వార్డెన్ ఉమ,వసతి గృహ సిబ్బంది నర్సింలు, నరసమ్మ, లక్ష్మి ర్సమ్మ, తదితరులు ఉన్నారు.





అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## కొనసాగుతున్న బోనాల జాతర

**బేగంపేట జూలై 20,ప్రభాతవార్త :** నగరంలో బోనాల జాతర సందడి కొనసాగుతుంది. బేగంపేట శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే ఆలయానికి పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలతో తరలి వచ్చారు.

**అమ్మ వారిని దర్శించుకున్న రాజకీయ ప్రముఖులు..**

బేగంపేట ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారిని ఆదివారం కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరరరెడ్డి, బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి, అమీర్‌పేట కార్పొరేటర్ సరళ, బీజేపీ సీనియర్ నాయకులు నెమలి ఆనంద్ నందూ), పవన్ పాఠక్ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి, ఎమ్మెల్యేలకు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ చెక్కల సుభాష్ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,మర్రిశశిధరరెడ్డిలను ఘనంగా సత్కరించారు.తీర్థ ప్రసాదాలను అందజేసారు.

**కుత్బుల్లాపూర్‌లో...**

**కుత్బుల్లాపూర్, జూలై 20 ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ గ్రామంలో బోనాల సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామ పరిధిలో జవాన్ చిట్యాల చెందర్ నాయకత్వంలో భారీ ఊరేగింపుతో చింతల్‌లోని నల్లపోచమ్మ అమ్మవారికి బోనాలు, ఫలహార బళ్ల ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, కుత్బుల్లాపూర్ పరిధిలోని దళిత వాడతోపాటు చుట్టుపక్కల బస్తీలు, కాలనీల నుండి ప్రజలు ఆలయంలో అమ్మవారి దర్శనానికి బారులుతీరి బోనాలు సమర్పించారు. ఈ సందర్భం గా జవాన్ చిట్యాల చెందర్, గడ్డం శ్రీనివాస్, జి.బాల్‌రాజు, జి.రాజు, సి.శివకుమార్, రామరాజు, జగదీష్, భరత్ కుమార్ నాయకత్వంలో బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

**సబ్జీమండి ప్రాంతంలో...**



సబ్జీమండిలో నేత్రపర్వంగా సాగిన అంబారీ ఊరేగింపు

**మెహిదీపట్నం, జూలై 20, ప్రభాతవార్త :** కార్వాన్ సబ్జీమండి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీనల్లపోచమ్మ మహంకాళి దేవి అమ్మవార్ల 103వ బోనాల ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. పోతరాజుల విన్యాసాలు, కళాకారుల నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ మహిళా భక్తులు బోనంతో మహంకాళి దేవాలయం నుండి సామూహికంగా బయలుదేరి నటరాజ్ నగర్ లోని నల్ల పోచమ్మ ఆలయంలో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఏనుగు అంబారీ పై కొనసాగిన అమ్మవారి ఘటం ఊరేగింపు కార్యక్రమం నేత్రపర్వంగా కొనసాగింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కోశాదికారి దేశబోయిన గోపాల్, కమిటీ నలహాదారులు కట్ట రాజయ్య, గూడబోయిన శివరత్నం, జలగరి వేణు, కట్ట శివరాజ్, బుర్ర వేణు కుమార్, కట్ట నర్సింగరావు, ఆవుశెట్టి శ్యాంసుందర్, గుడుమని అశోక్ కుమార్, గాండ్ల నిరంజన్ బాబు, ప్యాట నందకిషోర్ పూజ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లా ఆవరణలో...**

**ముషీరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** ఆదివారం బోనాల పండుగ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ న్యాయవాదులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, బీసీ కమీషన్ మాజీ సభ్యులు సీహెచ్ ఉపేందర్, ఫుడ్ కమీషన్ సభ్యులు కే.గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బంగారు మైసమ్మ ఆలయంలో బోనం సమర్పణ...**

**సికింద్రాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** లష్కర్ జిల్లా ఏర్పడిన వెంటనే బంగారు మైసమ్మ అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తానని సాధన సమితి అధ్యక్షుడు, ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ అమ్మవారికి ముడుపులు సమర్పించారు. ఆదివారం బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి వెండి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**శ్రీభూలక్ష్మీ మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే...**

**బేగంపేట జూలై 20,ప్రభాతవార్త :** ఆదివారం ఆషాడ బోనాల జాతర సందర్భంగా బేగంపేట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీభూలక్ష్మి అమ్మ వారి ఆలయాన్ని ఆషాడ బోనాల జాతర సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాత విశాల్‌సుధాం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. తీర్థ ప్రసాదాలను అందజేసారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి, నాయకులు టి.శ్రీహరి, పొన్నబోయిన సురేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**నల్లపోచమ్మ ఆలయానికి వెండి ఆభరణాలు బహూకరణ**



నల్లపోచమ్మ అమ్మవారికి వెండి కిరీటాలు, శెటగోపురం అందిస్తున్న పొన్నబోయిన కుటుంబం

**బేగంపేట జూలై 20,ప్రభాతవార్త :** బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ నల్ల పోచమ్మ దుర్గాదేవి అమ్మ వారి ఆలయానికి బీఆర్ఎస్ నాయకులు పొన్నబోయిన సురేష్‌యాదవ్ కుటుంబం వెండి కిరీటాలు, శఠగోపరాలను అందజేసారు. ఆషాడ మాసంలోని ఆదివారం బోనాల జాతర సందర్భంగా కుటుంబం తరుపున వెండి కిరీటాలు, శఠగోపురాన్ని అందించామని సురేష్ యాదవ్ అన్నారు. వెండి వస్తువులను ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో పొన్నబోయిన యాదగిరియాదవ్, పొన్నబోయిన విజయ్‌కుమార్‌యాదవ్, పొన్నబోయిన సురేష్‌కుమార్‌యాదవ్, పొన్నబోయిన శ్రీనుకుమార్‌యాదవ్ ఉన్నారు.

## డా. కావేటికి నెల్సన్ మండేలా అవార్డు ప్రదానం

**సైఫాబాద్, జూలై 20 ప్రభాతవార్త:**

ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది, కావేటి లా ఇంటర్నేషనల్ ప్రధాన భాగస్వామి డా.శ్రీనివాస్ కావేటికి నెల్సన్ మండేలా అవార్డు లభించింది. నెల్సన్ మండేలా ఇంటర్నేషనల్ డే సందర్భంగా ప్రఖ్యాత అక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్ మేయర్ లుబ్నాఅర్షద్ ఆయనకు అవార్డును ప్రదానం చేశారు.ఇది అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ, అంతర్జాతీయ న్యాయ సంస్కరణలు, సామాజిక న్యాయ ఉద్యమాల్లో కావేటి చేసిన విశేష కృషికి ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా కావేటి మాట్లాడుతూ నెల్సన్ మండేలా పేరు మీద తనకు ఈ అవార్డు రావడం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. భారతీయ వారసత్వం కలిగిన తాను యుకెలో ఈ అవార్డు పొందడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు.

# మాతృభాషలో విద్యాభ్యాసంతోనే నైపుణ్యంతో రాణిస్తారు

### మహారాష్ట్ర పూర్వ గవర్నరు సిహెచ్.విద్యాసాగర్‌రావు



పురస్కారగ్రహీతలతో విద్యాసాగర్‌రావు, వరప్రసాద్‌రెడ్డి, శివారెడ్డి, చెన్నయ్య తదితర అతిథులు

**నాంపల్లి, జూలై 20 ప్రభాతవార్త :**

ప్రాథమికదశ వరకైనా మాతృభాషలో విద్యాభ్యాసం చేసినవారే సృజనాత్మకతను, సంస్కారాన్ని, అన్ని విషయాల్లో రాణించే నైపుణ్యాన్ని సాధించగలరని మహారాష్ట్ర పూర్వ గవర్నరు సిహెచ్.విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ, కార్యాచరణను రూపొందించాలని ఆయన కోరారు. శాంత వసంతా ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యాసాగర్‌రావు ఆత్మీయ అతిథులు డా. జుర్రు చెన్నయ్య, ఎం.బి ఎస్.ప్రసాద్, టి.నవీన్ తదితరులతో కలిసి కర్ణాటక సంగీత వయోలిన్ విద్వాంసుడు పద్మశ్రీ అన్నవరపు రామస్వామికి వసంతా వరప్రసాద్‌రెడ్డి సంగీత పురస్కారం, డా. ఓలేటి పార్వతీశంకు డా. వంప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారం; ఎమ్మెస్కో విజయ్‌కుమార్‌కు కోడూరు వెంకట రమణారెడ్డి ఉత్తమ సాహితీ సేవారత్న పురస్కారం తోపాటు ఒక్కొక్కరికి లక్షరూపాయల నగదు,జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపి ప్రసంగించారు. భాషా సాహిత్యాలు, సంగీతం తదితర రంగాల్లో కృషి చేసిన వారిని సముచితంగా గౌరవించడంతోపాటు సామాజిక సేవాకార్యక్రమాలు ఇతోధికంగా చేపడుతున్న డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి, శాంతా వసంతా ట్రస్టును అభినందించారు. ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉత్తమ సంస్కారం కలిగిన వ్యక్తులు కావాలని, అలా తీర్చిదిద్దేశక్తి సంగీత సాహిత్యాలకు ఉంటుందని, వీటికి సేవచేయడం ద్వారా సమాజసేవ చేసేందుకు కృషిసాగిస్తున్నామని డా. వరప్రసాద్‌రెడ్డి అన్నారు. చివరిగా పురస్కారగ్రహీతలు తమ స్పందన తెలిపారు.





సమావేశంలో పాల్గొన్న అగర్వాల్ సమాజ్ నాయకులు

### సమాజ్ సేవ కోసం సభ్యత్వాన్ని పెంచుతాం:అనిరుధ్‌గుప్తా

**సైఫాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాల్లో ముందుండే అగర్వాల్ సమాజ్ సభత్వాన్ని పెంచుతామని తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్‌గుప్తా చెప్పారు. ఆదివారం రాఘవరత్న టవర్‌లోని అగర్వాల్ సమాజ్ కార్యాలయంలో తెలంగాణ కేంద్ర కమిటీ సభ్యుల కార్య నిర్వాహక కమిటీ తొలి సమావేశం జరిగింది. అగ్రసేన మహారాజ్ పూజతో సమావేశం ప్రారంభమైంది. అనంతరం కార్యదర్శి వికాస్‌కుమార్ కేశన్ సమాజ్ పతాధికారులను వేదికపైకి ఆహ్వానించి అభినందనలు తెలియజేశారు. అనిరుధ్ గుప్తా సమాజ్ భవిష్యత్తు ప్రణాళిక గురించి వివరించారు. సభ్యత్వాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గడిచిన ఎన్నికల్లో తమటీంను గెలిపించినవారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు రూపేష్‌కుమార్ అగర్వాల్, కార్యదర్శి వికాస్‌కుమార్ కేసన్, సహాయకార్యదర్శి డాక్టర్ సీమాజైన్, కోశాధికారి అచల్‌గుప్తా, మాజీ అధ్యక్షుడు మనీష్‌కుమార్ అగర్వాల్ పాల్గొన్నారు.

### 2వ వార్డు బోనాల వేడుకల్లో పూజలు చేసిన గజ్జెల నాగేశ్

**కంటోన్మెంట్, జూలై 20 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం 2వ వార్డులోని వివిధ అమ్మవారి దేవాలయాల్లో ఆదివారం నిర్వహించిన బోనాల వేడుకల్లో తెలంగాణ ఉద్యమ నేత, బేవరేజెస్ కార్పొరేషన్ గజ్జెల నాగేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్ దేవులపల్లి శ్రీను,2వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### నారాయణ హైస్కూల్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**సంజీవరెడ్డి నగర్,జూలై 20 ప్రభాతవార్త:** ఎస్.ఆర్.నగర్ నారాయణ హైస్కూల్‌లో బోనాల పండుగను అంగరంగవైభవంగా, ఆటపాటలతో వేషదారణతో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సాంప్రదాయాలను పెంపొందించే విధంగా విద్యార్థులు ఎంతో వేషదారణలతో ఎంతో ఆకట్టుకున్నారు. పోతరాజుల విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఊరేగింపుతో ఉత్సాహంగా అమ్మవారికి స్కూల్ టీచర్స్ అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రామలక్ష్మి, మాధవరెడ్డి, శేషగిరి, అనిత, మాలిని, నితీన్ తదితరులు పాల్గొన్నారు.

### సిటీ కల్చర్ సెంటర్‌లో కవి సమ్మేళనం, పుస్తకావిష్కరణ

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** వీడీ రాజగోపాల్ రచనలు సమాజంలో ప్రస్తుత పరిస్థితులు ప్రతిబింబించేలా ఉంటాయని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ఆదివారం ఆర్టీసీక్రాస్‌రోడ్స్‌లోని సిటీ కల్చర్ సెంటర్‌లో మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, పుస్తక సమీక్ష, పుస్తకావిష్కరణ కార్యక్రమం భుగర్భగనుల శాఖ పూర్వ డైరెక్టర్ డాక్టర్ వి.డి.రాజగోపాల్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ హాజరవగా, ఆత్మీయ అతిథి అటవీ శాఖ విశ్రాంత ఉన్నతాధికారి ఏ.ఎల్. కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ కవి, గాయకుడు డాక్టర్ రవీంద్రబాబు అరవా మహర్షి వాల్మీకి సమన్వయకర్తగా ఉండి ముందుగా ప్రార్థనాగీతం, కవి సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 50 మంది కవులు తమ కవితలను వినిపించారు. సినీ గీత రచయిత,నటుడు సాదనాల వెంకటస్వామినాయుడు, కుసుమ ధర్మన్న అధ్యక్షురాలు డాక్టర్ రాధాకుసుమ, ప్రముఖ రచయిత్రి రామలక్ష్మీ మోచర్ల పోలయ్య తదితరులు 'మానవత్వం నిలుపుకో' డాక్టర్ వి.డి. రాజగోపాల్ రచించిన నాలుగు నవలికల సంపుటిని సమీక్షించారు. రాజగోపాల్ నవలికలు సమాజంలో ప్రస్తుత పరిస్థితులను ప్రతిబింబించేవే అన్నారు. అదేవిధంగా ప్రముఖ కవి గద్వాల సోమన్న రచించిన వల్లంకి పిట్ట 74 వ సంపుటిని ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించారు. కవన కదంబం అనే కవి మిత్రుల కవితల పుస్తకం ఎ.ఎల్ .కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ప్రతిభ ఉన్న వారిని గుర్తించి వారిని వెలికి తీయటంలో డాక్టర్ వి.డి.రాజగోపాల్ ముందుంటారని, ఆయన ఒక అభినవ శ్రీకృష్ణదేవరాయలు అంటూ అందరూ ప్రశంసించారు.



ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్



మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్.

### భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు

**మెహిదీపట్నం, జూలై 20, ప్రభాతవార్త :** కార్వాన్ నియోజకవర్గంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవార్లకు భక్తులు దేవాలయాలకు పెద్దఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలను సమర్పించి చల్లగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం కార్వాన్ నియోజకవర్గంలోని జెట్ పురి మైసమ్మ, దర్బార్ మైసమ్మ, నల్ల పోచమ్మ అమ్మవార్లను మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ ఎంపీ ఈటెల రాజేందర్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు.

### విద్యార్థులు ఆవిష్కరణలు, సామాజిక బాధ్యతను స్వీకరించాలి



జ్యోతి ప్రజ్వలనం చేసి సమావేశాన్ని ప్రారంభిస్తున్న టి.జి.సీతారాం

**సైఫాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** గ్రాడ్యుయేట్లు ఆవిష్కరణలు (ఇన్నోవేషన్), సామాజిక బాధ్యత రెండింటిని స్వీకరించాలని ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఇ) ఛైర్మన్ ప్రొఫెసర్ టి.జి.సీతారాం సూచించారు. ఆదివారం అనురాగ్ యూనివర్సిటిలో ఛైర్మన్ పి.రాజేశ్వర్‌రెడ్డి, చాన్సలర్ డా.యు.బి.దేశాయ్, వైస్-చాన్సలర్ డా.అర్చన మంత్రి, సీఈఓ ఎస్.నీలిమా అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీతారాం ముఖ్యఅతిథిగా పాల్గొనగా దేశ అంతరిక్ష, ఉపగ్రహ రంగంలో ప్రముఖ సంస్థ అయిన అనంత టెక్నాలజీస్ ఛైర్మన్, ఎండి డా.పి.సుబ్బారావు ప్రసంగించారు. ఈ వేడుకలో 2,260 మందికి పైగా ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ విభాగాలకు చెందిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ, డీన్లు, విద్యా ప్రముఖులు డా.ఎం.ముత్తారెడ్డి, డా.వి.విజయ్‌కుమార్, డా.బాలాజీ ఉట్ల, డా.వసుధా భక్షి పాల్గొన్నారు.

### బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి అచ్చయ్యనగర్ నల్లపోచమ్మ దేవాలయంలో ఆదివారం బోనాలు ఉత్సవాల్లో రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్‌యాదవ్ హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయం కమిటీ ప్రతినిధులు అంజియాదవ్, వేణుసాగర్, సురేశ్, రాజు, నరేశ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



అచ్చయ్యనగర్ నల్లపోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్ కుమార్‌యాదవ్

# కిటకిటలాడిన అమ్మవార్ల దేవాలయాలు



చిత్రపురి కాలనీలో బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ తదితరులు

**నార్సింగి, జూలై 20 ప్రభాతవార్త :**

మేళతాళాలు, డప్పుల వాయిద్యాలు, వందలాది మంది భక్తజనుల జయ జయ ధ్వనులు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల ఆహోకారాల మధ్య తెలంగాణ ప్రతీక అయిన "బోనాల వేడుకలు" గండిపేట మండలంలో ఘనంగా జరిగాయి.పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, యువకులు అందరూ కలిసి గ్రామ దేవతల బోనాల ఉత్సవాలను కనుల పండువగా నిర్వహించుకున్నారు. బండ్లగూడలో మాజీ మేయర్ బి.మహేందర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, మాజీ సర్పంచ్ హరికృష్ణ తదితరులు బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే హైదర్షాకోట్‌లో పుర ప్రముఖులు, మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ రెడ్డి, మహిళలు గ్రామ దేవతలకు ముడుపులు చెల్లించుకొని గ్రామంలోని ప్రజలను చల్లంగా చూడాలని కోరుకున్నారు. మణికొండలో మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రీరాములు, ఏర్పుల కుమార్ తదితరులు అమ్మవారి వేడుకల్లో పాల్గొన్నారు.

**చిత్రపురి కాలనీలో...**

చిత్రపురి కాలనీలో కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారికి అధ్యక్షులు వల్లభనేని అనిల్‌కుమార్, మాజీ కౌన్సిలర్ హైమాంజలి సినీప్రముఖులు, కార్మికులు కలిసి బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకల్లో హరిహర వీరమల్లు హీరోయిన్ నిధిఅగర్వాల్, ఆర్‌టిఐకమిషనర్ దంపతులు సృజన పివి శ్రీనివాస్, ఫిలీం ఛాంబర్ పెద్దలు భరత్ భూషణ్, దామోదర ప్రసాద్, ప్రసన్నకుమార్, సి.కళ్యాణ్, భరధ్వాజ్, శంకర్, సీనియర్, జూనియర్ ఆర్టిస్టులు, కార్మికులు కలిసి బోనాల వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ బోనాల వేడుకలు ప్రశాంతంగా, ఘనంగా జరిగేందుకు నార్సింగి పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహించారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్

## సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక 'బోనాలు'

### కార్పొరేటర్ అర్చన జయప్రకాష్

**అత్తాపూర్ జూలై 20, ప్రభాతవార్త:** పూర్వీకుల నాటి సంప్రదాయం బోనాలు..పసుపు, కుంకుమలతో బోనకుండలను సిద్దంచేసి ఏటా ఆషాడ మాసంలో అమ్మవారికి కల్లుపాక పోయడం, నైవేధ్యాన్ని సమర్పించడంతో చెడు గాలి సోకకుండా ఊరంతా బాగుంటుందని నమ్మకమని రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం ఆషాడ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాలను కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ సందర్శించి స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బోనాల పండగ ఐక్యత, ఆప్యాయతలను గుర్తు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఎంతో వైభవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. సంప్రదాయాలు, సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక అన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ దాస్, యాదయ్య, రమేష్, నరసింహ, జగన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, జూలై 20 ప్రభాతవార్త:** ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం బోయిన్‌పల్లి 1,6 వార్డులలోని వివిధ అమ్మవారి వేడుకల్లో నిర్వహించిన ఉత్సవాల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు ముప్పిడి మధుకర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

### బాగ్‌లింగంపల్లిలో ఘనంగా బోనాలు ఉత్సవాలు

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లిలోని ఈడబ్ల్యుఎస్ క్వార్టర్స్‌లో ఆదివారం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బోనాలు ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయం నిర్వాహకులు సతీష్‌కుమార్, అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు.

### బోనాలు ఉత్సవాల్లో పాల్గొన్న బాల్‌రాజ్‌గౌడ్

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** బోనాలు ఉత్సవాలను రామ్‌నగర్ డివిజన్‌లో వివిధ ప్రాంతాలలో అమ్మవారి ఆలయాలను ఆదివారం టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రామ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్‌గౌడ్, శివకృష్ణ పాల్గొన్నారు.

### మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : మల్లారెడ్డి

**కంటోన్మెంట్, జూలై 20 ప్రభాతవార్త:** మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని మలాక్‌జిగిరి, మేడ్చల్ ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, సి.హెచ్.మల్లారెడ్డి తెలిపారు. బోయిన్‌పల్లిలో బిఆర్ఎస్ నేత టింకూ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలకు మల్కాజిగిరి, మేడ్చల్ ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, సి.హెచ్.మల్లారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ మెంబర్ పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### మైసమ్మ ఆలయంలో వైభంగా బోనాల వేడుకలు

**కంటోన్మెంట్, జూలై 20 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ మారేడ్‌పల్లి మైసమ్మ ఆలయంలో బోనాలు,పలహారం బండి ఊరేగింపు వేడుకలు అత్యంత వైభవంగాజరిగాయి. ఈ వేడుకలకు నగర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో బోనాల ఉత్సవ నిర్వాహకులు సి.క్రిష్ణయాదవ్(గొల్లకిట్టు), పాండురంగ దేవాలయం చైర్మన్ అల్లాడి గౌరి శంకర్,సీనియర్ కాంగ్రెస్ నేతలు బాబురావ్ ముదిరాజ్, నందికంటి రవి, హరిబాబుయాదవ్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ నర్సింహ్మ ముదిరాజ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ప్రజలు సుఖసంతోషాలతో శోభిల్లాలి: జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, జూలై 20 ప్రభాతవార్త :** పాడిపంటలతో, సుఖసంతోషాలతో అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా శోభిల్లాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్ పరిధిలోని శివాజీనగర్ వీకర్‌సెక్షన్‌కాలనీలో కొలువుదీరిన కట్ట మైసమ్మ అమ్మవారికి స్థానిక నేత ఉరిటి వెంకట్రావు ఆధ్వర్యంలో బోనాల జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్‌గౌడ్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని, పూజలు జరిపారు. చందానగర్ డివిజన్ కాంగ్రెస్ నేత ఉరిటి వసుందర వెంకట్రావు ఆధ్వర్యంలో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.

**శేరిలింగంపల్లిడివిజన్‌లో...**

శేరిలింగంపల్లి డివిజన్‌పరిధిలోని పలుప్రాంతాలల్లోని అమ్మవారి దేవాలయాలలో జరిగిన బోనాల ఉత్సవాలకు శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ హాజరై అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చందానగర్, నల్లగండ్ల, గుల్‌మోహర్ పార్క్, రాజీవ్ గృహకల్ప,సందయ్యనగర్,శాంతినగర్,శివాజీనగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల పండుగ జాతరలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఐజీ ఫేజ్1లోని ఎల్లమ్మ అమ్మవారికి,తారానగర్‌లోని శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి అమ్మవారికప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశంగౌడ్, శ్రీనివాస్‌రాజ్ ముదిరాజ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్; గడ్డం రవియాదవ్, ఆయా టెంపుల్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



శ్రీకట్టమైసమ్మ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధుడు మృతి

**ముషీరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదానికి గురైన ఒక వృద్ధుడు(65) చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దోమలగూడ ఎస్ఐ .ఎస్.రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 16వ తేదీ ఉదయం రామకృష్ణ మఠం వద్ద ఒక వృద్ధుడు రోడ్డు దాటే క్రమంలో గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. తీవ్రంగా గాయపడిన వృద్ధుడు రోడ్డుపై పడి ఉండటం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని, గాయపడిన వృద్ధుడిని చికిత్సనిమిత్తం గాంధీ హాస్పటల్‌కు తరలించారు. చికిత్సపొందుతూ వృద్ధుడు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించటంతో, మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. స్థానికులను విచారించినా వృద్ధునికి సంబంధించిన వివరాలు తెలియలేదని, ఎవరైనా వృద్ధునికి సంబంధించిన వారు ఉంటే దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసి, వృద్ధున్ని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనంపై దర్యాప్తు చేస్తున్నామని, సీసీ ఫుటేజీల ఆధారంగా ఆ వాహనదారున్ని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

## రోడ్డుపై గుంతలు పూడ్పించిన ఎస్ఐ

**అక్కన్నపేట, జూలై 20, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు అక్కన్నపేట మండల కేంద్రంలోని రోడ్లు గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న ఎస్ఐ చేతరాజు ప్రశాంత్ ఆదివారం రోజున గుంతల మయమైన రోడ్డుపై ట్రాక్టర్‌ల సహాయంతో మట్టి కొట్టించి బ్లేడ్ ట్రాక్టర్‌తో గుంతలన్నీ పూడ్పించారు. ప్రయాణికుల ఇబ్బందులను అర్థం చేసుకుని రోడ్లపై గుంతలు పూడ్పించిన విషయం తెలుసుకున్న మండల ప్రజలు ఎస్ఐ ప్రశాంత్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. అయితే ఎస్ఐ ప్రశాంత్ ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన నుండి వినూతన కార్యక్రమాలు నిర్వహిస్తూ మండల ప్రజల నుండి మంచి పేరును తెచ్చుకుంటున్నారు.

## కస్తూర్బా గాంధీలో స్పాట్ అడ్మిషన్లు

**హుస్నాబాద్ రూరల్, జూలై20, ప్రభాతవార్త:** హుస్నాబాద్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహింస్తున్నట్లు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మమత యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో 6వ తరగతిలో 10 సీట్లతో పాటు ఇంటర్ మీడియట్ కోర్సుల్లో అడ్మిషన్‌లు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి గల విద్యార్థులు బుధవారం రోజున నేరుగా విద్యాలయానికి వచ్చి అడ్మిషన్లు పొందాలని పూర్తి వివరాలకు 7416493220కు సంప్రదించాలన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



**సదాశివపేట, జూలై 20 ప్రభాతవార్త:** సిపిఐ నాలుగో మహాసభలను ఆగస్టు 2,3వ తేదీ ల్లో జరగనున్నాయని సిపిఐజిల్లాకార్యదర్శివర్గసభ్యుడు తాజొద్దిన్ అన్నారు. ఆదివారం సదాశివపేటలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా నాలుగో మహా సభల కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ నారాయణఖేడ్ లో వచ్చే నెల రెండు మూడవ తేదీల్లో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకుకార్యకర్తలు నాయకులు కృషి చేయాలన్నారు. సదాశివపేట, సంగారెడ్డి, మునిపల్లి, కొండాపూర్‌ల నుండిసిపిఐ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం ఎ. రెహమాన్ వ్య వసాయ కార్మిక సంఘం మహిల కార్యదర్శి బుజ్జమ్మ, సీనియర్ నాయకులు పూలమ్మ, మునిపల్లి మండల నాయకురాలు గంగమ్మ, లడ్డులక్ష్మి ్మ, శివలీలా సరస్వతి, బేబీ, బిపాషాపాల్గొన్నారు.

## రామచంద్రాపురం ఘనంగా బోనాలు

**–ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే, కార్పోరేటర్**



**రామచంద్రావురం, జులై 20, ప్రభాతవార్త:** ఆశాడ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం రామచంద్రాపుంర డివిజన్ పరిధిలో బోనాల సందడి నెలకొంది. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పోరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్‌లు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు సభిక్షంగా ఉండేలా దీవించాలని ఆలయాల్లో ఎమ్మెల్యే, కార్పోరేటర్‌లు వేడుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కుమార్ గౌడ్, రాజు, ఆయా ఆలయాల కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కెజిబివిలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

సిర్గాపూర్, జులై 20, ప్రభాతవార్త: సిర్గాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్‌లో విద్యను అందుకునేందుకు స్పాట్ అడ్మిషన్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ఎస్ఓ సంతోషి పేర్కొన్నారు. కళాశాలలో ఎంపిసి తెలుగు మీడియం మొదటి సంవత్సరంలో 20 సీట్లు అందుబాటులలో ఉన్నాయని, 10వ తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు మంగళవారం నిర్వహించే స్పాట్ అడ్మిషన్‌కు హాజరై సీటును పొంది విద్యను అందుకోవాలని సంతోషి సూచించారు

# ఉపాధి హామీలో తేటతెల్లమైన అధికారుల అవినీతి

## ప్రజా దర్బార్‌లో అధికారుల వాగ్వివాదం

**ఝరాసంగం, జులై20, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామి పనుల్లో అధికారుల అవినీతి తేటతెల్లమయింది. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 1ఏప్రిల్ 2024 నుంచి 31 మార్చి 2025 వరకు కొనసాగిన 465 ఉపాధి పనుల కోసం వినియోగించిన 8లక్షలు, మేటీరియల్ కింద 11లక్షల వరకు చేపట్టిన ఖర్చులపై, పంచాయితీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వార చేపట్టిన 50 పనులకు వినియోగించిన 2లక్షల 20వేల 85 రూపాయలపై గత పక్షం రోజులు ఆయా గ్రామాల్లో బిఆర్పీలు సమాజిక తనిఖీ చేపట్టారు. గ్రామాల్లో చేపట్టిన సమాజిక తనిఖీలో బహిర్గతమయిన విషయాలను బిఆర్పీలు ప్రజాదర్బాలో వివరించారు. మండల పరిధిలోని చిలేమామిడి గ్రామంలో మల్లింపు కాల్వల పనుల్లో చేపట్టిన పనుల కంటే అధికంగా బిల్లులు (42వేలు) చెల్లించినట్లు బిఆర్పీలు వివరించారు. పర్కులేషన్ ట్యాంక్ పనుల్లో 250 క్యూబిక్ మీటర్లు అధికంగా ఎంబి రికార్డు చేసి నిధులు దుర్వినియోగం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన విఆర్ఏను సైతం ఉపాధి హామి కూలీ చెల్లించినట్లు బహిర్గతం చేశారు. బిర్పీలు బహిర్గతం చేసిన అవినీతిపై టెక్నికల్ అసిస్టెంట్ శామయ్య తను ఏ తప్పు చేయలేదని, అవినీతిని ప్రోత్సాహించేలదని పేర్కొడనంతో అధికారుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. మాచ్నూర్ గ్రామంలో కూలీల సంతకాలు లేకుండానే బిల్లులు చెల్లించారని బిఆర్పీ వెల్లడించారు. మాచ్నూర్, బిడకన్నె, పొట్‌పల్లి, చిలేమామిడి, బోర్‌గావ్, ప్యారవరం తదితర గ్రామాల్లో ఉపాధి హామి నిధులతో చేపట్టిన హరితహారంలో రికార్డుల్లో పేర్కొన్నట్లు నాటిన మొక్కల కంటే తక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. పలు గ్రామాల్లో ఒకరికి బదులుగా మరొకరు పనులు చేసినట్లు తేలిందన్నారు. చేపట్టిన పనుల కంటే అధికంగా రికార్డు చేసి నిధులను దుర్వినియోగం చేశారన్నారు. అవినీతి చోటు చేసుకున్న గ్రామాల రికార్డులను ఎస్ఆర్పీలు స్వాధీనం చేసుని ఉన్నతాధికారులకు అందచేశారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ బాలరాజ్, విజిలెన్స్ అధికారి నాగేశ్వరరావు, అంబుడ్స్ మెన్ భోజిరెడ్డి, ఎంపిడిఓలు మంజుల, సుధాకర్, పంచాయితీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మల్లేశం, ఏఈ శశిరేందర్‌రెడ్డి, ఏపిఓ రాజ్‌కుమార్, టెన్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొనగా ప్రజాదర్బార్‌లో ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు,



ఉపాధి హామిపై ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న అధికారులు

## డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీకి ధరఖాస్తులు ఆహ్వానం

**జహీరాబాద్, జులై20, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక లెక్చరర్ల సేవలు అందించేందుకు అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ముహమ్మద్ అస్లాంఫారూఖి తెలిపారు. కళాశాలలో ఆంగ్లం–1, హిందీ–1, ఉర్దూ–1, కామర్స్ ఇంగ్లీష్ మీడియం–1, కామర్స్ ఉర్దూ మీడియం–2, హిస్టరీ తెలుగు మీడియం–1, ఎకనామిక్స్ ఉర్దూ మీడియం–1, పొలిటికల్ సైన్స్ ఉర్దూ మీడియం–1, బోటనీ ఉర్దూ మీడియం–1, జువాలజీ ఉర్దూ మీడియం–1, కెమిస్ట్రీ ఇంగ్లీష్ మీడియం–1, కెమిస్ట్రీ ఉర్దూ మీడియం–1, కంప్యూర్ సైన్స్, అప్లిఏషన్–1 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అర్హులైన వారు గెస్ట్ లెక్చరర్‌గా సేవలందించేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. జనరల్ అభ్యర్థులకు సంబంధించి సబెక్టులో 55శాతం మార్కులు, ఎస్టీ, ఎస్సీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉన్న వారు ధరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. పీహెచ్‌డి నెట్, శాట్, స్టేట్ అభ్యర్థులకు, బోధన అనుభవం ఉన్న ఆరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు సంబంధిత భాషలో మాత్రమే బోధించాల్సి ఉంటుందన్నారు. విద్యాసంవత్సర చివరి వరకు ఎంపికైన అభ్యర్థులు సేవలందించాల్సి ఉంటుందన్నారు. జులై 23న సాయంత్రం 2 గంటల లోపు జహీరాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో స్వయంగా ధరఖాస్తులు సమర్పించాలన్నారు. ధరఖాస్తులు చేసుకున్న వారికి జులై 24న ఉదయం 10 గంటలకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ పొఫెసర్ ముహమ్మద్ అస్లాం ఫారూఖి సూచించారు.

20జీజేఎల్2: గాడిపల్లి భాస్కర్‌ను సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

## గజ్వేల్ మండలంలో బిజెపి జెండా ఎగురవేస్తాం



**గజ్వేల్, జులై 20 (ప్రభాతవార్త):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఇంచార్జ్‌గా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌ను నియమించారు. ఈ సందర్భంగా గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ గజ్వేల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలను బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బిజెపి గజ్వేల్ రూరల్ ఇంచార్జ్‌గా తనను నియమించినందుకు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకట్‌రెడ్డి,

## అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేకనే విమర్శలు

**గజ్వేల్, జులై20 (ప్రభాతవార్త):** అయ్యపేరు చెప్పుకొని, తెలంగాణ సెంటిమెంట్ అడ్డం పెట్టుకొని రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేదని, స్వయంశక్తితో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రమ, కష్టాన్ని నమ్ముకున్న ఆయన జెడ్‌పిటిసి నుండి మొదలుకొని ఎమ్మెల్సీ నుండి అంచెలంచెలుగాఎదిగిముఖ్యమంత్రి స్థాయికి వచ్చారన్నారు. పది సంవత్సరాల తెలంగాణ ఉద్యమం, మరో పదేండ్ల అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డంగా దోచుకొని బతికిన మీరు సిఎం రేవంత్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులఅవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటప డడంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నా న్నారు. కెసిఆర్, కెటిఆర్‌లు జైలుకువెళ్లడంఖాయమని, స్థానిక సంస్థలఎ న్నికల్లోవందలకోట్లుఖరపెట్టేందుకబిఆర్ఎస్ సిద్ధ మైందన్నారు . బిఆర్ఎస్ పార్టీ అవినీతి సొమ్మును ప్రజలు స్వీకరించి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించడం తథ్యమన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ంలో స్థానికస ంస్థలఎన్నికల్లో అత్యధికంగాకాంగ్రెస్‌సీట్లు కైవసం చేసుకుంట ందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి అండగా రాష్ట్ర ప్రజలు ఉన్నారని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ప్రజా సంక్షేమ పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినాఅభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

## నిరంతర అభ్యాసంతోనే కృత్రిమ మేధపై పట్టు

**పటాన్‌చెరు, జులై20, ప్రభాతవార్త:** కృత్రిమ మేధస్సు యుగంలో నిరంతర అభ్యాసం అవశ్యమని, తద్వారా యువతకు దానిపై పట్టు సాధించే వీలుకలుగుతుందని నాస్కామ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కార్నిక్ ఉద్బోధించారు. పట్టభద్రులు సానుకూల దృక్పథంత ో వ్యవహరించాలని, అభివృద్ధిచెందుతున్నసాంకేతికతలను స్వీక రించాలని, వేగంగామారుతున్న వాతావరణానికి అనుగుణంగామార్పులనుఅర్థం చేసుకుంటూ, అభివృది ్ధపథంలోసాగేమనస్తత్వాన్ని వృద్ధి చేసుకోవాలని సూచించారు. కృత్రివ మేధస్సు ఆధారితప్రపంచంలోమానవమేధస్సు కుప్రత్యామ్నాయంలేదని,( ప్రభావవంత మైన నాయకత్వం, బృంద కృషికి భావోద్వేగ మేధస్సు, స్వీయ అవగాహన, సానుభూతి, ప్రేరణ, సంబంధాల నిర్వహణ నేటి యువతలో కీలకమని ఆయన స్పష్టీకరించారు. గీతంఅధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడుఎం. శ్రీభరత్ మాట్లాడుతూ... స్నాతకోత్తర పట్టాలను స్వీకరిస్తున్న వారంతాఉన్నత లక్ష్యాలతోతమ కలలను నిజం చేసుకోవా లన్నారు.. గీతంవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా మాట్లాడుతూ.. సంక్లిష్టమైన ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యార్థులను సన్నద్ధం చేయడానికి తమ దృష్టిఅనువాద పరిశోధన, అంతర్ విభాగ (ఇంటర్ డిసిప్లినరీ) అభ్యాసంపై ఉందని తెలిపారు. హైదరాబాదు ప్రాంగణంలోని ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్ విభాగాల నుంచి దాదాపు 2,002 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయగా, వీరిలో 1,638 మంది యూజీ, 264 మంది పీజీవిద్యార్థులు ఉన్నారు. పరిశోధన, ఆవిష్కరణలకు విశ్వవిద్యాలయం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా పెద్ద సంఖ్యలో 100 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లను ప్రదానం చేయడం విశేషం.

## హద్నూర్‌లో మహంకాళి మాతకు బోనాలు



**న్యాల్‌కల్, జులై 20, ప్రభాతవార్త:** ఆషాడమాసాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహంకాళి మాతకు బోనాల ఉత్సవాలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలకు ఉదయం గ్రామంలోని శ్రీ మహంకాళి మాత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం గ్రామ మహిళలు తమ ఇండ్ల నుంచి భాజాబజంత్రీల మధ్య బోనాలను తలపై ఎత్తుకుని సామూహికంగా గ్రామ కూడలికి చేరుకుని 8 మంది పోతురాజుల విన్యాసాల మధ్య బోనాలను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగిస్తూ మహంకాళి మాత ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలుసకాలంలోకురిసి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామస్థులు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా జీవించేలా కరుణించాలని భక్తులు అమ్మవారిని వేడుకోవడం కానవచ్చింది. గ్రామంలో మహంకాళి మాత బోనాలను పురస్కరించుకుని అత్తారింటికి వెళ్లిన గ్రామ ఆడపడుచులు, జీవనోపాధికి పట్టణ ప్రాంతాలకు వెళ్లిన వారు స్వగ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఆలయానికి చేరుకున్న భక్తులకు శ్రీ మహంకాళి మాత ఆలయ కమిటి ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు.

## ప్యారవరం వాగును పరిశీలించిన అధికారులు

**ఝరాసంగం, జులై 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్యారవరం గ్రామ శివారులోని వాగు భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్నందున శనివారం ధికారులుప్రత్యక్షంగా పరిశీలించారు. వాగు అదృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు, వాహన చోదకులు, యువకులు వాగు దాటకుండా ఉండాలని ఎంపిడిఓ మంజుల సూచించారు. వాగులో పేరుకుపోయిన పిచ్చి మొక్కలనుపంచాయితీ కార్యదర్శితో తొలిగించామన్నారు. పొంగుతున్న వాగుపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమలరావు, ఎస్ఐ నరేష్, పంచాయితీ కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## కేంద్ర కారాగారానికి సీడ్స్ బాల్స్ పంపిణి

**కంది, జులై 20, ప్రభాతవార్త:** వర్షాకాలం ఆరంభమైనందున ప్రభుత్వ ఖాళీ ప్రదేశాల్లో చల్లుకునేందుకు ఆదివారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజెన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ తెలంగాణ రాష్ట్ర హైద్రాబాద్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఆదేశాల మేరకు కందిలోని జిల్లా కేంద్ర కారాగారమునకు 8 వేల సీడ్స్ బాల్‌ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఖాళీ ప్రదేవాలను గర్తించి సీడ్స్ బాల్స్‌ను వదజల్లుకోవాల్సి ఉంటుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 25వేల సీడ్స్ బాల్స్ పంపిణి చేయాల్సి ఉండగా 17 వేల సీడ్ బాల్స్‌ను ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఉప కారాగారాలకు రఫరా చేశామని మిగతా 8వేల సీడ్ బాల్స్‌లను కందిలోని కేంద్ర కారాగారానికి అందచేయడం జరిగిందన్నారు.

## ఫేక్ యాప్‌ల మాయలో పడొద్దు

**-ఎస్‌హెచ్ఓ వెంకట్‌రెడ్డి**

**సిర్గాపూర్, జులై 20, ప్రభాతవార్త:** ప్రజలు ఈజీ మనీ ఆశతో ఫేక్ యాప్స్ మాయలో పడొద్దని సిర్గాపూర్ పోలీసు ఠాణా స్టేషన్ హౌజ్ ఆఫీసర్ (ఎస్‌హెచ్ఓ) వెంకట్‌రెడ్డి సూచించారు. ఆదివారం పోలీసు ఠాణాలో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అపరిచితులు సోషల్ మీడియాలో మాయ మాటలు నమ్మి పెట్టుబడులు పెట్టొద్దన్నారు. సులభంగా డబ్బులు సంపాదించాలన్న ఆశకు గురయితే ఇబ్బందులకు గురికాక తప్పదని హెచ్చరించారు. ఈజా మనీ ఆశతో తమ బ్యాంక్ ఖాతా ఖాళీ కాకుండా చూసుకోవాలన్నారు. ట్రేడింగ్‌కోసం ఏపికే ఫైల్స్ డౌన్‌లోడ్ చేయొద్దన్నారు. తక్కువ సమయంలో, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అంటే అది మోసమే అని గుర్తించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. టెలిగ్రామ్ గ్రూపుల్లో లింక్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. కొత్త సినిమాల పేర్లతో ఎరవేస్తారని, నమ్మి క్లిక్ చేస్తే బ్యాంక్ ఖాతా ఖాళీ కావడం తథ్యమని గుర్తు చేశారు.

## అనారోగ్యంతో ఇంటర్ విద్యార్థి మృతి

**నాగల్‌గిద్ద, జులై 20, ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఇంటర్‌మీడియట్‌లో విద్యను అందుకుంటున్న విద్యార్థి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముక్తపూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ముక్తాపూర్ గ్రామానికి చెందిన సంజీవ్ పాటిల్ కుమారుడు వెంకటేష్ (17) ఇంటర్‌లో విద్యను అందుకుంటూ ఉన్నాడన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో అవస్థలు పడుతూ ఉండగా ఆదివారం హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ కానరానిలోకాలకు చేరిపోయాడన్నారు. విద్యార్థి వెంకటేష్ మృతితో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## పూజలు చేసిన కార్పొరేటర్ దంపతులు



**రామచంద్రాపురం, జులై 20, ప్రభాతవార్త:** ఆశాడ మాస బోనాలను పురస్కరించుకుని ఆదివారం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఆయా ఆలయాల్లో బోనాల సందడి నెలకొంది. బోనాలను పురస్కరించుకుని భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి తన భర్త నియోజకవర్గ బిఆర్ఎస్ కో–ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డితో కలిసి ఓల్డ్ ఎంఐజీ కానీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ, ఎల్ఐజి కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ, విశాలాక్షి సేమత శివపంచాయాతన క్షేత్రం, ఓల్డ్ ఆర్సి పురంలోని తుల్జా భవాని మాత ఆలయం, ఫెన్సింగ్ ఏరియాలోని శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి దేవాలయం, భేల్ టౌన్‌షిప్‌లోని శ్రీ పెద్దమ్మ తల్లి గుడి, ఎస్ఎన్ కాలనీలోని శ్రీ పోచమ్మఆలయం, మయూరి నగర్‌లోని ఎల్లమ్మ ఆలయంల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని ఆయా ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు జగన్నాథ్‌రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, సంపత్‌గౌడ్, రాకేష్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపుతున్న సర్కారు : ఎం.డీ.ఇమామ్

సిద్దిపేట రూరల్, జూలై 20, ప్రభాతవార్త : కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు గంజాయి, డ్రగ్ ఇతర మత్తపదార్థాలపై ఉక్కుపాదం మోపుతుందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేట పట్టణంతో పాటు పరిసరా ప్రాంతాలలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించడానికి పోలీసులు గట్టి నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల భర్త నేరం చేసి జైలుకు వెళ్లడంతో సిద్దిపేట పట్టణంలోని కెసిఆర్ నగర్‌లో భార్య చిన్న పిల్లలతో రోడ్డున పడడంతో ఆదివారంరూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి మత్తులో నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్‌వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. మత్తు పదార్థలకు యువత బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు అలకుంట మహేందర్, గయాజుద్దీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడుతున్న బోనాల సంబరాలు



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



సంబరాలు జరుపుకుంటున్న విధ్యార్థులు



పదమూడో వార్డులో బోణాలు ఊరేగిస్తున్న దృశ్యం



బోనాలలో మున్సిఫల్ తాజామాజీ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్

**గజ్వేల్, జులై 20 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన బోనాల సంబరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో నల్లపోచమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి హాజరై బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని ప్రతి ఒక్కరికి నమ్మకం కాగా, శుభ్రత, పవిత్రతతో మహిళలు సమర్పించే బోనం అమ్మవారు స్వీకరిస్తుందన్నారు. గ్రామ దేవతలను పూజిస్తే గ్రామంలో ఎలాంటి వ్యాధులు సోకవని, ప్రకృతి వైపరీత్యాల నుండి గ్రామ దేవతలు రక్షిస్తారన్నారు. అంతకు ముందు ప్రజ్ఞాపూర్‌లోని పలు వీధుల గుండా మహిళలు పెద్దఎత్తున డప్పుచప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు పెర్క ముత్యాలు, పర్శరాములు, యాదగిరి, 3వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు పెర్క నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి, కొనమైన కన్నాయాదవ్, కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, నాగార్జున, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, జంగం రమేష్‌గౌడ్, మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఎండి. షరీఫ్, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు శివులు, రాంబాబు, కొల్లూరి సత్యం, మంద రాజు తదితరులు పాల్గొన్నాం

**వర్గల్, జులై 20 (ప్రభాతవార్త):** వర్గల్ మండలంలోని గిర్మాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలు బోనాల పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలను డప్పుచప్పుళ్ల మధ్య, పోతరాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా వెళ్ళి గ్రామ దేవతలకు సమర్పించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంధు మిత్రులతో సందడిగా మారింది. ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు ప్రముఖులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**హుస్నాబాద్ రూరల్‌లో..**

**హుస్నాబాద్ రూరల్, జూలై 20, ప్రభాతవార్త**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామంలో పోచమ్మ ఊర బోనాలతో పాటు హుస్నాబాద్ మండలంలోని కూచనపల్లి గ్రామంలో ఆదివారం రోజున పోచమ్మ బోనాల పండుగను రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. డప్పు చప్పుల్లు, శివసత్తుల ఆట పాటలతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో భక్తులు ఊరెగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలతో పాటు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం సంఘ పెద్దలతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

**గజ్వేల్ టౌన్, జులై 20 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఆధ్వర్యంలో ఆదివారం ముత్యాలమ్మ, పోచమ్మతల్లి అమ్మవార్లకు ఆషాఢ మాస బోనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి. సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సి. సంతోష్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, ఆషాఢ మాసం బోనాలు సమర్పించే మహత్తర కార్యక్రమం వైభవంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం బోనాల మహోత్సవ కమిటీ సభ్యులు ఎన్‌సి. సంతోష్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు బ్రాహ్మణపల్లి బిక్షపతి, ఉత్తునూరి సంపత్, బోనాల మహోత్సవ కమిటీ సభ్యులు దయాకర్, బిక్షపతి, సాయి, శివమణి, సత్యానందం, ఖాసీం, వినోద్, వెంకటేశం, దినేష్, ప్రవీణ్, నరేష్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

**జోగిపేటలో..**

**జోగిపేట, జులై20, ప్రభాతవార్త:** జోగిపేట మున్సిపాలిటీలో మైసమ్మ బోణాలు ఘణంగా నిర్వహించారు. ఆదివారంనాడు పదమూడో వార్డులో మైసమ్మ గుడి వద్ద బోణాల ఊరేగింపును ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఘణంగా చేపట్టారు. ముందుగా వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ రంగ సురేష్‌గుప్త ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోణాల ఊరేగింపు నిర్వహించారు. బోణాల ఊరేగింపు ఆలయం వద్ద నుంచి ఆరంభించి క్లాక్‌టవర్ మీదుగా తిరిగి మైసమ్మ గుడివద్దకు చేపట్టారు. అనంతరం గుడివద్ద పూజలు నిర్వహించిన అనంతరం బోణాల ఉత్సవాన్ని ముగించారు.

ఈ సందర్భంగా పదమూడో వార్డుకు చెందిన కానిస్టేబుల్ బండిమాది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలనీకి చెందిన పలువురు ముఖ్యులను శాలువాలు, మెమెంటోలతో సన్మానించారు. ఈ బోణాల కార్యక్రమంలో వార్డుకు చెందిన మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**సదాశివపేట, జూలై 20 (ప్రభాతవార్త):** సదాశివపేట శనివారం సెయింట్ ఆంథోనీ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది.

ఇందులో భాగంగా విద్యార్థులు బోనాలతో, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు పోతురాజుల సందడి, పాఠశాల ఆవరణంలో పూర్తి బోనాల జాతర హడావిడితో నిండిపోయింది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూఇందులోభాగంగాపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**నర్సాపూర్ లో..**

**నర్సాపూర్ జులై 20, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని రెండు రోజులపాటు బోనాల పండుగను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి పట్టణ మహిళలు బోనాలను ఊరేగించారు. ఈ మేరకు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం పట్టణంలోని మహిళలు బోనాలను అందంగా అలంకరించి శ్రీ ముత్యాలమ్మ కు సమర్పించి బండ్లను ఊరేగించారు. ఈ సందర్భంగా బోనాల ఊరేగింపులో డప్పు చప్పుల మధ్య యువకులు యువకులు నృత్యాలు చేస్తూ బోనాలను ఊరేగించారు. ఈ సందర్భంగా పలువురు పటకాగా సోమవారం నర్సాపూర్ పట్టణంలోని శ్రీ నల్ల పోచమ్మ బోనాలను నిర్వమించనుననారు. ఈ సందర్భంగానర్సాపూర్ మున్సిఫల్ తాజామాజీ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టన ప్రజలతో పాటు అందరి ప్రజలను చల్లంగా చూడాలని శ్రీ ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నారు

**. నర్సాపూర్, జులై20, ప్రభాతవార్త:** నర్సాపూర్‌మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో ఆదివారంబోనాల పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు బోనాలనుఅందంగా అలంకరించి బోనాలను అమ్మవారికి సమర్పించ ఇమొక్కులు చెల్లించుకున్నారు.

బోనాల పండగ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ శివకుమార్ మాట్లాడుతూ అమ్మవారి దయతో గ్రామ ప్రజలు అందరూ సుఖసంతోషతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు అంజయ్య, సత్యనారాయణ, ప్రభుగౌడ్, మల్లగౌడ్, విట్టల్ నాగరాజు, నర్సింలు, భిక్షపతి గౌడ్, గౌరయ్య మొగులయ్య ప్రసాద్ పాల్గొన్నారు.



ఫుడ్ కోర్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

## స్వయం ఉపాధితో ఎదగండి

### యువతకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ :** యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా లబ్దిపొందాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పరిగి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సోషల్ ది ఫుడ్ కోర్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, లాభాపేక్షతో కాకుండా సామాజిక సేవతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫుడ్ కోర్టు నిర్వాహకులు ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, ముబారక్ అలీ, సయ్యద్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల స్లాబ్ పనులు ప్రారంభం

**షాద్‌నగర్ :** అక్షరంతోనే విద్యార్థులలో అభ్యుదయం వస్తుందని, నూతన భవన విజయంతో విద్యార్థులను ఆ దిశగా నడిపిస్తుందని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలో దాతల సహకారంతో, తన సొంత నిధులు కూడా కలిపి నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మూడవ అంతస్తు స్లాబ్ పనులను ఆదివారం ఆయన ప్రారంభంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంత్యంత వేగంగా, అత్యాధునిక వసతులతో ఈ కళాశాల నిర్మాణ పనులను చేవడుతున్నామని, త్వరలోనే నూతన భవన తలను సాకారం చేసి విద్యార్థుల చేతికి అందిస్తామని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలతో కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. భవన నిర్మాణ విషయంలో అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువ నిధులు అవసరం అయినప్పటికీ ఎక్కడా రాజీ పడకుండా నిర్మాణం జరుపుతున్నట్లు తెలిపారు. చరిత్రలో ఎప్పుడు ఎవరు కనీవినీ ఎరుగని రీతిలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆత్మ సంతృప్తిని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, నాయకులు చెంది తిరుపతి రెడ్డి, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పశువుల బుచ్చయ్య, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, లింగారెడ్డిగూడ అశోక్, ముబారక్, ఖదీర్, మహబూబ్, నందిగామ శంకర్, చటాన్‌పల్లి శేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

## అనాధ ఆశ్రమంలో అన్నదానం

**శామీర్‌పేట, జూలై 20, ప్రభాతవార్త :** అనాధలకు చేయూత నివ్వాల్సిన అవసరం ఉందని, మానసిక వికలాంగులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని మూడుచింతలపల్లి మాజీ సర్పంచు జామ్ రవి పేర్కొన్నారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలోని మానసిక వికలాంగుల (హోమ్ ఫర్ డిజబుల్డ్) అనాధ ఆశ్రమంలో పలువురికి మాజీ సర్పంచు జామ్ రవి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచు జామ్ రవి పుట్టిన రోజును పురస్కరించుకుని అనాధల సమక్షంలో పుట్టిన రోజును జరుపుకుని అనాధలకు అన్నదానం (భోజనాన్ని)ను ఆయన చేశారు. మానసికంగా వివిధ రకాల వికలాంగులు సుమారు 300మంది వరకు ఉన్నట్లు వీరిలో ఆనందాన్ని చూడటానికి ఒక రోజు వారితో గడపటానికి బోజనం అందించటం జరిగిందని మాజీ సర్పంచు జామ్ రవి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల బిఆర్ఎస్ నాయకులు వి.మురళీగౌడ్, నర్సింహులు, కె.మధుసూదన్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు. ఆ తరువాత శామీర్‌పేట ఉమ్మడి మండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌కు మూడుచింతలపల్లి మాజీ సర్పంచు జామ్ రవి పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన విచ్చేసి వాటర్ ఫిల్టర్ డిస్పెన్సరీని (త్రాగునీరు కోసం) ప్రెస్‌క్లబ్‌కు ఉచితంగా అందజేశారు. ప్రెస్‌క్లబ్‌కు వాటర్ ఫిల్టర్ డిస్పెన్సరీని ఉచితంగ అందజేసినందుకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి, కమిటీ వారు ఆయనకు దన్యవాదాలు తెలియజేశారు. ఆయనకు ప్రెస్‌క్లబ్ కార్యక్రమం, సభ్యులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి, సహకరిస్తున్నందుకు దన్యవాదాలు తెలియజేశారు.



అన్నదానం చేసిన మాజీ సర్పంచి జామ్ రవి తదితరులు



మహాసభల కరపత్రాలను పంపిణీ చేసి విజయవంతం చేయాలని కోరిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి సాయిలుగౌడ్

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**శామీర్‌పేట, జూలై 20, ప్రభాతవార్త :** సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయటానికి పార్టీ నాయకులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు,మహాసభల గౌరవాధ్యక్షులు డిజి సాయిలుగౌడ్ కోరారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో సిపిఐ రాష్ట్ర మహాసభల కరపత్రాలను పార్టీ నాయకులను, రైతులను పలు వర్గాల వారిని కలిసి పంపిణీ చేశారు. ఆగస్టు 19వ తేదీ నుంచి 22వరకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మహారాజ పంక్షణ్‌హాల్‌లో సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నందున శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, వివిధ మున్సిపాల్టీల్లో వార్డులలో పర్యటించి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సాయిలుగౌడ్ తెలిపారు. సిపిఐ మహాసభలను విజయవంతం చేయటానికి పార్టీ నాయకులు అన్ని వర్గాల ప్రజలను కలిసి కోరనున్నట్లు తెలిపారు. ఆ రెండు మండలాల్లో ప్రైవేట్ విద్యాసంస్థలు, వివిధ కంపెనీలు, పార్టీ అభిమానులు దాతృత్వంతో పార్టీకి విరాళాలు అందించాలని కోరటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు నిమ్మల నర్సింహ్మా, డి.జంగయ్య, శామీర్‌పేట మండల కార్యదర్శి,సహాయ కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్, మురళీధర్‌రాజు, మండల కౌన్సిల్ సభ్యులు సోగడ రమేశ్, పార్టీ నాయకులు మధు తదితరుల పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**ఘట్‌కేసర్, జూలై 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. 'రాష్ట్రీయ గ్రామీణ సాక్షరత మిషన్' సభ్యులు నవీన సురేశ్ దంపతులు పాల్గొని విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు బ్యాగులను వితరణ చేశామని వారు తెలిపారు. బిజెపి నాయకులు ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, నేమూరి ప్రవీణ్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

### అగుగడుగునా దండకాలు

# శివసత్తుల పూనకాలు



బోనాలతో ఊరెగింపుగా వెళుతున్న మహిళలు



మహంకాళీ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు



బోనాలతో అమ్మవారి చుట్టు ప్రదక్షణలు చేస్తున్న మహిళలు

పూడూరు, జూలై 20, ప్రభాతవార్త : పూడూరు మండలం కడ్మూరు,చెన్‌గోముల్ గ్రామాల్లో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకునేందుకు ఉదయం నుండి భారులు తీరారు. అమ్మవారికి ఇష్టమైన పిండిపదార్థాలతో తయారు చేసిన వంటకాలను,బోనంలో ఉంచి బ్యాండు మేళాలు,డప్పు చప్పుళ్ళు,ఒగ్గు కళాకారుల ఆట,పాటల మధ్య అగుగడుగునా దండకాలు వేస్తూ బోనాలను ఎత్తుకొని వెళ్లి భక్తులు నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాలు భక్తులను ఆలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**మంబాపూర్‌లో..**

**పెద్దేముల్, జులై 20, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో ఆదివారం గ్రామదేవతకు (ఊరడమ్మ) ఘనంగా బోనాలు నిర్వహించారు. ఆషాఢమాసం పురస్కరించుకొని మహిళలు పెద్దఎత్తున బోనాలతో ఊరెగింపుగా వెళ్ళారు. ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్దిగా పండాలని, పిల్లపాపలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. డప్పు వాయిద్యాల చప్పుళ్ళకు శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. బోనాల ఊరెగింపుతో గ్రామంలో పండుగ వాతవరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, గ్రామపెద్దలు బల్ల మల్లయ్య, మంతటి బుగ్గయ్య, తాండ్ర విజయకుమార్, యువకులు హర్షవర్ధన్‌రెడ్డి, టిల్లు, బస్వంత్‌రెడ్డి తలారి రాములు తదితరులు పాల్గొన్నారు.

**అక్కన్న, మాదన్న ఆలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని పూజలు**

**షాద్‌నగర్ :** బోనాల పండగ సందర్భంగా హైదరాబాద్‌లోని అక్కన్న, మాదన్న ఆలయంతో పాటు గోలీపుర మహంకాళీ అమ్మవారి దేవాలయంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు బక్కని నర్సింహులుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతన చరిత్ర గల ఈ ఆలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందని, అక్కన్న, మాదన్నల చరిత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. వారి చరిత్రను నేటి యువతరం తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగు నాగేష్, శ్రీకాంత్, జోగేందర్ సింగ్, సత్యకృష్ణ, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**భీమారంలో ..**

గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో బోనాలు, నైవేద్యాలు సమర్పించడం, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో బోనాల పండగ జరుపుకోవడం మన తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదిఆరం మండల పరిధిలోని భీమారం గ్రామంలో జరుగుతున్న బోనాల పండగలో పాల్గొని ఆలయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భీమారం గ్రామ బీఆర్ఎస్ నాయకుడు రాఘవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ తన జన్మదిన జన్మదినం సందర్భంగా గ్రామంలోని పాఠశాలకు స్మార్ట్ టీవీని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ వీరేశం గుప్త, కుమ్మరి మహేష్, కె.రాఘవేందర్ యాదవ్, గిరిబాబు, ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్, నీలం జగనన, యాదయ్య, బాల్‌రాజ్, దినేష్, శివాచారి, సుధీర్, మధు, అన్వారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట మండలంలో..**

**శామీర్‌పేట, జూలై 20, ప్రభాతవార్త :** శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల్లో, మూడుచింతలపల్లి మండలంలోని సంపన్‌బోల్, జగ్గంగూడ, మూడుచింతలపల్లి, పలు గ్రామాల్లో, అదే విధంగా తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీమహాంకాళమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, దుర్గమ్మ, పెద్దమ్మ, మైసమ్మ అమ్మవార్లకు బోనాలు ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. గ్రామాల్లోని ఆలయాలకు భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. గ్రామాల్లోని ఆలయాల్లో గ్రామ దేవతలు, అమ్మవార్లకు బోనాలు సమర్పించు మొక్కులు తీర్చుకున్నారు. తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాలు, వార్డులలో బోనాల పండుగ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. డప్పుచప్పుల్లతో, శివసత్తుల పూనకాలతో, బోనాలతో మహిళల ఊరేగింపులు, భక్తుల సందడితో బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

**చౌదరిగూడ మండలంలో**

**జిల్లేడు చౌదరిగూడెం, జులై, 20, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో అమ్మవార్లకు బోనాలతో భక్తులు నైవేద్యాలు సమర్పించారు. మండలంలోని తుమ్మలపల్లి, రావిర్యాల గ్రామాలలో మైసమ్మ బోనాల పండుగను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరెగింపుగా వెల్లి అమ్మవారి దేవాలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. బోనాలలో తీసుకువెల్లిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్‌లో**

**ఘట్‌కేసర్, జూలై 20, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశురాం అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్, బొక్కోనిగూడ, చందుపట్లగూడలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయకమిటీ ఆహ్వానం మేరకు సిఐ పరుశురాం విచ్చేసి బోనాల ఉత్సవాలను పరిశీలించారు. సికింద్రాబాద్ మహంకాళీ అమ్మవారి బోనాల తర్వాత వచ్చే ఆదివారం ఇక్కడ బోనాల పండగ జరుపుకోవడం అనవాయితీగా వస్తుంది. ఎన్ఎఫ్‌సీనగర్, బొక్కోనిగూడ, చందుపట్లగూడలో గ్రామదేవతల ఆయాలను రంగులు, మామిడి, వేప తోరణాలు, విద్యుత్‌దీపాలతో అలంకరించారు. పసుపు, కుంకుమలతో బోనాలను తయారు చేసి డప్పుశబ్దాల మధ్య ఊరేగింపుగా తీసుకువెల్లి అమ్మవార్ల నైవేద్యం సమర్పించారు. బొక్కోనిగూడలో ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామదేవతలు పోచమ్మ, చిత్తారమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ అమ్మవార్లను మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశురాం, ఎస్ఐ శేఖర్‌లు ఎన్ఎఫ్‌సీనగర్‌లో చిత్తారమ్మ, పోచమ్మతల్లిని దర్శించుకోగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు. బోనాల సందర్భంగా పలు కూడళ్లలో నాయకులు పెద్ద సంఖ్యలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బండారి అంజనేయులుగౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి జంపాల రమేశ్, మాజీ ఉపసర్పంచులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, ఎంపాల సుధాకర్‌రెడ్డి, సహకార సంఘం మాజీ డైరక్టర్లు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బొక్క స్రవంతి కృష్ణారెడ్డి, బాలాజీ దేవస్థానం మాజీ డైరక్టర్ బొక్క ఆనంద్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు వి.బి.వెంకట నారాయణ, గడీల రామచద్రాంరెడ్డి, చందుపట్ల అండాలు, మద్ది రాణి, నాయకులు వరికుప్పల లింగస్వామి, బొక్క రవీందర్‌రెడ్డి, బొక్క సుధాకర్‌రెడ్డి, కట్ట ఏసురెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, బొక్క సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కట్ట రాజశేఖర్‌రెడ్డి, బొక్క సంజీవరెడ్డి, వాకిటి ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటునికి ఆర్థిక సాయం

20, ప్రభాతవార్త: అనారోగ్యంతో మృతిచెందిన విజయ్ కుటుంబానికి మిత్రులు ఆర్థికసాయం అందించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో ఇటీవల విజయ్ గటికే అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం దశదినకర్మ జరిగింది. ఎదులాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 లో పదవతరగతి చదివిన విజయ్ అనారోగ్యం కారణంగా చనిపోవడంతో అతని బ్యాచ్ మిత్రులు రూ.50 వేలు సమీకరించి అతని కుటుంబసభ్యులకు ఆర్థికసాయంగా అంద జేశారు. విజయ్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అతని బ్యాచ్ మిత్రులు తెలియజేశారు.

# శుద్ధి జలాలతో ఆరోగ్య సంరక్షణ

**ఆమనగల్లు, జూలై 20, ప్రభాతవార్త :** పరిశుభ్రమైన శుద్ధి జలాలతోనే ఆరోగ్య సంరక్షణ సాధ్యపడుతుందని ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కలుషిత నీరు, ఫ్లోరైడ్ నీటి వినియోగం ప్రజారోగ్యంపై దుష్ప్రభావం పడుతుందని ఆయన అన్నారు. వెల్దండ గానుగుట్ట తండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 3లక్షలతో ఏర్పాటు చేసిన శుద్ధిజలాల కేంద్రం (వాటర్‌ప్లాంట్)ను ఆదివారం ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అట్టహాస వాతావరణంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. గతంలో గానుగుట్టతండాలో పర్యటించిన సుంకిరెడ్డికి తండా గిరిజనులు త్రాగునీటి సమస్యను వివరించారు. దీంతో ఫౌండేషన్ తరపున వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చి తండా వాసుల కల సాకారం చేశారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ తండాలలో మౌళిక వసతులు కల్పించేందుకు ఐక్యత ఫౌండేషన్ ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలతోపాటు సమాజశ్రేయస్సు కొరకు అవగాహన సదస్సులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. విద్య, వైద్య, ఉపాధి కల్పనే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ ముందుకు సాగుతుందన్నారు. ఐక్యత ఆశయాలకు ప్రజలు బాసటగా నిలబడాలని, ఫౌండేషన్ చేపడుతున్న సేవలను సద్వినియోగం చేసుకుంటే ఆశయాలు నెరవేరుతాయని కోరారు. తండాలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా జీవించాలని సూచించారు. అంతకు ముందు తండావాసులు సుంకిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపిపి శాంతిగోపాల్, మాజీ సర్పంచ్ పత్యానాయక్, మాజీ ఉపసర్పంచ్ రమేశ్, స్థానికులు లోక్య, బిక్య, రాజు, బీక్యనాయక్, పరమేశ్, తరుణస్వామి, ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



తండాలో నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సిఒఒ రాఘవేందర్‌రెడ్డి

# సేవా కార్యక్రమాలు చేపట్టాలి

### మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 20, ప్రభాతవార్త:** యువజన సంఘాలు సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలు చేపట్టాలని పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం అన్నోజిగూడ యాదాద్రి పార్కు వద్ద ఆదివారం సూర్య యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా సూర్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా యంజల శివగౌడ్, కోశాధికారిగా బి. భవానీశంకర్, యాదవ్, ఉపాధ్యక్షులుగా బొక్కా వినయ్ రెడ్డి, గాంధరి ప్రశాంత్, కార్యదర్శిగా యంజల ప్రదీప్, రఘురాంరెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా నల్లవెల్లి వినోద్, ఎం. శివారెడ్డి, మని కిషోర్, ఈశ్వర్, అల్వాల శాండీ, మట్ట పవన్, సోషల్ మీడియా కన్వీనర్స్ డి. విశ్వ ముదిరాజ్, వినయ్ శర్మ, జవాజీ అవినాశ్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు. గత కమిటీలో బాధ్యతలు నిర్వర్తించిన పలువురు సభ్యులను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, నాయకులు నల్లవెల్లి శేఖర్, బోయపల్లి సత్తిరెడ్డి, యంజాల బాస్కర్ గౌడ్, కేఎం. రెడ్డి, పసులాది కుమార్, కాసుల వెంకటేశ్, ఎం. రమేశ్, విక్రమ్ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య యూత్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులను సత్కరించిన దృశ్యం.

## అన్ని దానాలలో విద్యాదానం గొప్పది

**కేశంపేట, జులై 20, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలోని ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు హైదరాబాద్, సికింద్రాబాద్ జూనియర్ ఛాంబర్స్ చారిటబుల్ ట్రస్ట్ బెంచీమార్క్ర్తి ప్రోగ్రాం లో భాగంగా పాఠశాలకు నలభై బెంచీలు డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నాగశ్రీధర్ మాట్లాడుతూ అన్ని దానలలో విద్యదానం గొప్పదని, విద్యార్థులు బాగా చదువుకోని ఉన్నత స్థానలకు చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ముత్యాల కమలాకర్, వారి తో పాటు జిల్లాపరిషత్ హైస్కూలు ప్రధాన ఉపాధ్యాయులు చక్రధర్ రావు, ప్రాధమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మల్లికార్జున్ , ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, చెన్నప్ప, రాజకుమార్ రెడ్డి, రవి కుమార్, లావణ్య, కవిత, వినీత్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## యజుర్వేద పారాయణ యజ్ఞం కరపత్రాల విడుదల

**జిల్లేడు చౌదరిగూడెం, జులై, 20, (ప్రభాతవార్త) :** సమాజంలో ధర్మాన్ని కాపాడాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లెడు చౌదరిగూడ మండల ఆర్యసమాజ్ భవన్ అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావు అన్నారు. ఆదివారం ఆర్యసమాజ్ భవన్‌లో 46వ సంవత్సర శ్రావణ మాస యజుర్వేద పారాయణ యజ్ఞం కరపత్రాల విడుదల కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వచ్చే శ్రావణ మాసంలో మూడు రోజుల పాటు ఆర్యస మాజ్ భవనంలో యజ్ఞం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోనెరు శ్రీనివాస్, పుర్ర చిన్నయ్య, బస్వరాజు, శివరాజు, శ్రీనివాస్, యాదగిరి, పకిరయ్య, చంద్రమౌళి,వేణు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న ఆర్యసమాజ్ భవన్ సభ్యులు

## శాంతి భద్రతలకు పరిరక్షణకు సహకరించాలి

**నవాబుపేట జులై 20, ప్రభాతవార్త :** మండల తణా ఎస్ఐగా శనివారం బాధ్యతలు స్వీకరించిన పుండ్లిక్‌ను ఏఎంసి చర్మన్ గీతాసింగ్, డైరెక్లర్లు ఆదివారం మార్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలని అన్నారు. అందరి సహకారంతోనే శాంతి భద్రతలను కాపాడటం సాధ్యమని చెప్పారు. సమస్యలను భూతద్దంలో చూడకుండా సామరస్య పూర్వకంగా పరిస్కారం చేసుకోవాలని అన్నారు. స్థానికంగా ఏర్పడే ప్రతి సమస్యకు పరిస్కారం ఉంటుందని ఈ దిశగా వ్యవహరించాలన్నారు. ఎప్పటికప్పుడు సరైనా సహయానికి హెల్ప్‌లైన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాజశేఖర్‌రెడ్డి, నర్సింహరెడ్డి, సీనియర్ నాయకుడు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




ఎస్ఐ పుండ్లిక్‌తో మాట్లాడుతన్న నాయకులు

## ఆర్టికల్ 19ను రద్దు చేయాలి

**నందిగామ, జులై 20, ప్రభాతవార్త :** నాయీ బ్రాహ్మణేతరులు సెల్యూన్లు నడుప వద్దని నందిగామ మండలం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జె .చంద్రశేఖర్ అన్నారు. పుట్టుక నుండి చావు వరకు అన్నిట్లో ముందుండే నాయిబ్రాహ్మణుల కులవృత్తిని ఇతర మతస్తులు చేయడానికి వీల్లేదన్నారు. అలాగే కులవృత్తిని వేరే వాళ్ళు చేయడం ద్వార నాయి బ్రాహ్మణులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారన్నారు. రెక్కాడితే గాని డొక్కాడలేని నాయి బ్రాహ్మణులకు, భూమి, బుట్టలేదని, కేవలం కులవృత్తిని నమ్ముకోని కుటుంబాలను పోషించుకుంటున్నారని, ప్రభుత్వం మానవతా దృక్పథంతో మరోసారి ఆలోచించి ఆర్టికల్ 19 ని రద్దు చేయాలని హైకోర్టును ప్రాధేయ పడుతున్నారు. ఈ విషయమై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను సంప్రదించనున్నట్లు నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధి పి.బాలరాజ్ తెలిపారు.

## మత్స్యకారుల కార్పొరేషన్ చైర్మన్‌కు అభినందన

**నందిగామ, జులై 20, ప్రభాతవార్త :** రాష్ట్ర మత్స్యకారుల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ జన్మదిన సందర్భంగా నందిగామ మండలం చేగూరు గ్రామానికి చెందిన పలువురు ముదిరాజులు చైర్మన్ ను కలిసి పూలమాలవేసి శాలు వాతో సన్మానించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ ప్రదేశ్ కాం గ్రెస్ కమిటీ (గిశిదిది), మత్స్య కార విభాగం, కార్యవర్గ సభ్యులు మంకల శ్రీశైలం, గంగమోని సత్యన్న, బుగ్గ శ్రీవన్, ప్రభాకర్, జంగయ్య, వంశీ తదితరులు ఉన్నారు.



మత్స్య కార్మిక సంఘం చైర్మన్‌ను సన్మానిస్తున్న చేగూరు నాయకులు

## పరిగి ఎస్ఐగా మోహనకృష్ణ

**పరిగి, జులై 20, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఎస్ఐల బదిలీలలో భాగంగా, పరిగి పట్టణ ఎస్ఐగా బర్దీపూర్ మోహనకృష్ణ నియమితులయ్యారు. ఆదివారం పరిగి పట్టణ ఎస్‌హెచ్ఓగా మోహనకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన సంనత్‌కుమార్ బదిలీల్లో భాగంగా విఆర్ వికారాబాద్‌కు వేళ్లారు. ఈ సందర్భంగా పరిగి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మోహనకృష్ణ మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తానని, ప్రజలకు రక్షణ కలిగించేలా చట్టానికి అనుగుణంగా విధులు నిర్వహి స్తామన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని, రోడ్డు ప్రమాద నివారణలకు కృషి చేస్తామన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

**పెద్దేముల్, జులై 20, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేసి, అక్రమ దందాలపై ఉక్కుపాదం మోపుతామని పెద్దేముల్ మండల నూతన ఎస్ఐ కే.వేణుకుమార్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా ఆయన పదవి భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వేణు కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. అందుకు ప్రజలు పోలీసులకు సహరించాలని కోరారు. ఇది వరకు ఎస్ఐగా పనిచేసిన ప్రశాంత్‌వర్ధన్ సాధారణ బదిలీలలో భాగంగా వికారాబాద్ జిల్లా కోడంగల్ ఎస్2 గా బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో పెద్దేముల్ నూతన ఎస్ఐగా కే.వేణుకుమార్ పదవి భాధ్యతలు చేపట్టారు. ఇదివరకు కే.వేణుకుమార్ నవాబ్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ప్రోబేషినరి ఎస్‌గా విధులు నిర్వహించి ప్రస్తుతం పెద్దేముల్ నూతన ఎస్ఐగా నియమితులయ్యారు. ఇదిలా ఉండగా పెద్దేముల్ పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐ వేణుకుమార్‌కు ఘనంగా స్వాగతం పలికి, ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్‌కు వీడ్కోలు పలికారు.



ఎస్ఐ కే.వేణుకుమార్

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**వికారాబాద్, జులై 20, ప్రభాతవార్త :** వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 సంవత్సరానికి అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.వి.గీతా లక్ష్మీ పట్నాయక్ తెలిపారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్-1, ఫిజిక్స్-1, మ్యాథమెటిక్స్-1,ఇంగ్లీష్-1,కామర్స్-2, పొలిటికల్ సైన్స్-1, పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి బయోడేటాతో దరఖాస్తు చేసుకోవాలని సూఇంచారు. దరఖాస్తులు ఈనెల 23 వతేదీ వరకు వికారాబాద్ కళాశాలలో అందజేయాలని సూచించారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో ఎస్సీ,ఎస్టి లు అయితే50శాతం మార్కులతో బీసీ, ఓసీలు అయితే 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. యు జిసి, నెట్, సెట్, పీహెచ్డీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 24న డెమో క్లాసులు, తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని, ఒక సెట్ జిరాక్స్ కాపీని అందజేయాలని తెలిపారు.